నీలగిరి వార్త
మన కోసం మన వార్త

# మోదీ ఫొటో కావాలంటే సన్నబియ్యం డబ్బులివ్వండి: ఉత్తమ్

-స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని ఫొటోకు మంత్రి ఉత్తమ్ షరతు
-సన్న బియ్యానికి కేంద్రం పూర్తి నిధులిస్తేనే ఫొటో ముద్రిస్తామని స్పష్టం
-పేదల రేషన్ కార్డుల విషయంలో రాజకీయాలు వద్దని హితవు
-రాష్ట్రం సన్నబియ్యం ఇస్తుంటే, కేంద్రం దొడ్డు బియ్యమే ఇస్తోందని విమర్శ
-ప్రొటోకాల్ ప్రకారం రేషన్ షాపుల్లో ఇప్పటికే ప్రధాని ఫొటో ఉందని వెల్లడి

**హైదరాబాద్ నీలగిరి వార్త**

స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రాన్ని ముద్రించాలన్న డిమాండ్‌పై తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. సన్న బియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు సమకూరిస్తేనే,



# మధినాగుడాగ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ సంబరాలు

దేవాలయాలకు పోటెత్తిన భక్తులు
అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలు సమర్పించిన మహిళలు
ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు

**శేరిలింగపల్లి మియపూర్ నీలగిరి వార్త:**

మధినాగుడా డివిజన్ పరిధిలోని మధినగుడా గ్రామంలో బోనాల పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరంఆషాఢ మాసం, శ్రావణమాసాలను పురస్కరించుకొని మదినగుడా గ్రామాల్లో శ్రావణ మాసం మొదటి ఆదివారం రోజున శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, మల్లన్న పోచమ్మ బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. డప్పు చప్పుళ్ళ నడుమ శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ప్రజల అందరిని అలరించాయి. భక్తులు అమ్మవారి మొక్కులను చెల్లించుకుని వడిబియ్యలు పోసి నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఆదివారం రోజు ఉదయం నుంచే శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, మల్లన్న, పోచమ్మ దేవాలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. శివసత్తి భారతి మాట్లాడుతూ. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదినగుడా గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రభుత్వాల సెన్సార్‌షిప్‌పై ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం.. ఇక అన్నీ పబ్లిక్

**హైదరాబాద్ నీలగిరి వార్త:**

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కంటెంట్ తొలగింపు లేదా పరిమితులపై ప్రభుత్వాల నుంచి వచ్చే అభ్యర్థనలను యూజర్లకు మరింత స్పష్టంగా కనిపించేలా చేస్తామని ప్రకటించారు. ఆన్‌లైన్‌లో ప్రభుత్వ జోక్యం,

# కల్తీకి చెక్.. తెలంగాణలో 'టీజీ సేఫ్' ఏర్పాటు.. ఒకే గొడుగు కిందకు ఆహార, ఔషధ శాఖలు

**హైదరాబాద్ నీలగిరి వార్త**

తెలంగాణలో ఆహార, ఔషధాల నాణ్యతను పర్యవేక్షించేందుకు, కల్తీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వేర్వేరుగా పనిచేస్తున్న ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ), ఔషధ నియంత్రణ (డ్రగ్స్ కంట్రోల్) విభాగాలను విలీనం చేస్తూ ఏకీకృత పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది.



# ఆర్‌ఎస్ చేతబడి చేయిస్తోంది..

## సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు!

- ప్రతి ఆరు నెలలకు ఒక జాబ్ నోటిఫికేషన్ ఇస్తామని సీఎం హామీ
- సంగారెడ్డిలో 'స్మార్ట్ రేషన్ కార్డుల' పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం
- సన్నబియ్యం అందిస్తూ పేదల కడుపు నింపుతున్నామన్న రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ నీలగిరి వార్త:**

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక హామీ ఇచ్చారు. ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒక ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేస్తామని స్పష్టం చేశారు. సంగారెడ్డిలో శనివారం 'స్మార్ట్ రేషన్ కార్డుల' పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని, మరో 10 వేల పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చిందని గుర్తుచేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటానపడకుండా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా కొందరు మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసిన సీఎం, ఇది కేవలం కాగితం ముక్క కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవ కార్డు అని అన్నారు. గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యం ఇచ్చి స్కామ్‌లు చేస్తే, తాము సన్నబియ్యం అందించి పేదల కడుపు.



# రేపు భోగాపురంలో దిగే తొలి విమానం ఇదే.. ప్రయాణికులకు గిఫ్టులు

**హైదరాబాద్ నీలగిరి వార్త**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరుతూ, భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సర్వీసులు ఈ అర్ధరాత్రి తరావ్త ప్రారంభమవుతున్నాయి.



## రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన.

వరంగల్ పోలీస్ కమిషనర్
ఎన్ శ్వేతా రెడ్డి ఐపీఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పరకాల పర్యటన సందర్భంగా పరకాల జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం సాయంత్రం హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపిఎస్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి స్వాగతం పలికారు.



# ఒకవైపు సైనిక విన్యాసాలు.. మరోవైపు కిమ్‌తో స్నేహమంటున్న ట్రంప్.. కొరియా ద్వీపకల్పంలో అసలేం జరుగుతోంది...!

- కిమ్ జాంగ్ ఉన్‌తో తన బంధం గొప్పదంటూ పాత ఫొటోను పంచుకున్న ట్రంప్
- అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలపై తీవ్రంగా స్పందించిన ఉత్తర కొరియా
- ఇది 'అణు కూటమి'గా మారుతోందని, తీవ్రంగా స్పందిస్తామని ప్యాంగ్యాంగ్ వార్నింగ్
- కొత్త స్థాయి ముప్పును కొత్త స్థాయి నిరోధక శక్తితో ఎదుర్కొంటామని స్పష్టీకరణ
- ఇటీవలే బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించి ఉద్రిక్తతలను పెంచిన ఉత్తర కొరియా



# టీజీపీఎస్సీ కీలక ప్రకటన..

## వచ్చే వారం నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర!

- వచ్చే వారం నుంచి వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లు
- పారదర్శకతే లక్ష్యంగా టీజీపీఎస్సీ నియామక ప్రక్రియ
- ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షల నిర్వహణకు సర్కార్ ప్లాన్
- ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ పూర్తి చేశామన్న సీఎం రేవంత్
- వదంతులు నమ్మొద్దని, ప్రిపరేషన్‌పై దృష్టి పెట్టాలని యువతకు సూచన

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తూ వచ్చే వారం నుంచి వివిధ శాఖల్లోని ఖాళీల భర్తీకి వరుసగా నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. మరోవైపు ప్రభుత్వ శాఖల్లో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ రెండు కీలక ప్రకటనలతో ఉద్యోగార్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.




# గ్రేటర్ వరంగల్ అభివృద్ధి ప్రస్థానాన్ని ప్రతిబింబించే సావనీర్ సిఎంచే ఆవిష్కరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రగతి పనులను ప్రతిబింబించేలా రూపొందించిన ప్రత్యేక సావనీర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పరకాల పర్యటన సందర్భంగా ఆవిష్కరించారు.జీడబ్ల్యూఎంసీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, పట్టణ పేదల సంక్షేమం, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, పచ్చదనం పెంపు తదితర కార్యక్రమాల వివరాలను ఫోటోలతో సహా సావనీర్‌లో సమగ్రంగా పొందుపరిచారు.
ఈ సందర్భంగా సావనీర్‌ను రూపొందించిన అధికారులు, సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు. వరంగల్ మహానగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, భవిష్యత్‌లో అమలు చేయనున్న ప్రణాళికలను ప్రజలకు చేరువ చేయడంలో ఇటువంటి ప్రచురణలు కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ మాజీ మేయర్ గుండు సుధారాణి లకు సావనీర్ ప్రతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్,తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జై శ్రీరామ తాపీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీరామ తాపీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను అధ్యక్షులు శిరమోని రాములు ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరుకాగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరాయి పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర సమర ఉద్యమంలో ఎందరో ప్రాణ త్యాగమే మన ఈ స్వాతంత్రం అని అన్నారు. సిద్ధించిన స్వాతంత్రంలో కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం రచించబడిన రాజ్యాంగంలో సమాన హక్కులు ప్రజా పాలన ప్రభుత్వంలో పొందడం జరుగుతుందని అన్నారు .కార్మికుల కోసం తాను ఎప్పుడూ ముందుంటారని కార్మికుల భవన నిర్మాణం కి కృషి చేయడంతో పాటు ఒక్కతాటిపై కార్మికులంతా నిలబడి కార్మిక భవనాన్ని పూర్తి చేసుకోవాలని తెలిపారు .త్వరలో ప్రారంభ ప్రారంభానికి తాను హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన కార్మికులకు మిఠాయిలను పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కార్యదర్శి ఉపాధ్యక్షులు కోశాధికారి మరియు సభ్యులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## తలకిందులుగా జాతీయ జెండా

### ఎగరవేసిన సర్పంచ్

### పర్యవేక్షించని సెక్రెటరీ

**దేవరకొండ నీలగిరి వార్త**

భారతదేశ ఔనాత్యాన్ని దేశభక్తిని స్వాతంత్ర కీర్తి పతాకంగా ప్రతిబింబించే జాతీయ జెండాను తలకిందలుగా ఎగరవేసి భారతదేశ జాతి యొక్క ఔన్నత్యానికి అవమానపరిచారు. నల్లగొండ జిల్లా డిండి మండలంలోని కామేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సర్పంచ్ నకిరే కంటి జాతీయ జెండాను ఎగరవేశారు. అగ్రభాగాన ఉండాల్సిన కాషాయం కిందికి పచ్చ రంగు పైకి ఉండేలా జెండాను ఎగరవేశారు. జాతీయ జెండాకు అవమానంగా భావించిన అక్కడే ఉన్న పలువురు వెంటనే జాతీయ జెండాను తిరగల ఎగరవేశారని తెలపడంతో హడావుడిన వెంటనే జాతీయ జెండాను దించి తిరిగి యధావిధిగా ఎగరవేశారు. పర్యవేక్షించాల్సిన సెక్రటరీ లోపం స్పష్టంగా కనిపిస్తుంది జాతీయ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాల్సినటువంటి బాధ్యత సెక్రటరీ పై ఉంటుంది 14 సాయంత్రం జాతీయ జెండా తోరణాలు ముస్తాబు పరిసరాలు పరిశుభ్రత తదితర అంశాలను సెక్రటరీ కిందిస్థాయి



## రెండో రోజుకు చేరిన వీఆర్ఓ బాధితుల పోరు

### డిఫరెంట్ మార్గంలో నిరసన

### ఆకట్టుకున్న 'వంటా వార్పు'!

**మర్రిగూడ, నీలగిరి వార్త ప్రతినిధి,ఆగస్టు 16,**

న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేదే లేదంటూ వీఆర్ఓ సంస్థ బాధితులు సమర శంఖం పూరించారు.వట్టిపల్లి గ్రామ శివారులోని వీఆర్ఓ స్కూల్ ప్రాంగణం వద్ద నల్లగొండ జిల్లా మర్రిగూడ రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుమారు 100 మంది బాధితులు చేపట్టిన నిరసన కార్యక్రమం ఆదివారం నాటికి రెండో రోజుకు చేరుకుంది.తమ నిరసన గళాన్ని వినిపిస్తున్న బాధితులు,రెండో రోజు వినూత్న రీతిలో స్పందించారు.ఆందోళనలో భాగంగా ఆదివారం'వంటా వార్పు'కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ఆవరణలోనే పొయ్యిలు వెలిగించి,అందరూ కలిసి వంటలు వండుకుని తింటూ తమ నిరసన తెలిపారు.శాంతియుతంగా,అదే సమయంలో అందరి దృష్టిని ఆకర్షించేలా సాగిన ఈ నిరసన ఆ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.బాధితుల ఆందోళనకు స్థానిక ప్రజల నుంచి భారీగా మద్దతు లభిస్తోంది.తమ సమస్యను తక్షణమే పరిష్కరించి,బాధితులందరికీ న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్చేశారు.అధికారులు,సంబంధిత ప్రతినిధులు త్వరితగతిన స్పందించి పరిష్కారం చూపకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని బాధితులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి వీఆర్ఓ సంస్థ బాధితులు పాల్గొన్నారు



## ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ గా జిల్లా అవార్డు అందుకున్న నామని అర్చన

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మునిసిపాలిటీ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నామని అర్చన 80వ, జాతీయ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ లోని కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ అధికారిగా రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ అధికారినిగా శనివారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ కమిషనర్ రామ దుర్గారెడ్డి ,దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అర్చన ను కు శుభాకాంక్షలు తెలియజేశారు. తన అవార్డుకు సహకరించిన కమిషనర్ ఏఈ, చైర్పర్సన్, ఎమ్మెల్యే లతోపాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ అధికారిని అవార్డు అందుకోవడం ఆనందం గా ఉందినామని అర్చన దేవరకొండ మునిసిపాలిటీలో చేరిన మొదటి సంవత్సరంలోనే తనకు ఉత్తమ అధికారినిగా అవార్డు రావడం తనకెంతో గౌరవాన్ని తెచ్చిపెట్టిందని అన్నారు. తన ఉద్యోగ విధులను మరింత బాధ్యతాయుతంగా నిర్వర్ నిర్వహిస్తానని తనకు ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ అధికారినిగా జిల్లా స్థాయిలో గుర్తించి అందించడం పట్ల తాను ప్రజలకు పారదర్శకంగా పనిచేస్తానని తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ నామని అర్చనను అభినందించిన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు దేవరకొండ మునిసిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ జిల్లా ఉత్తమ అధికారినిగా అవార్డు పొందడం తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అందుకు ఉదాహరణగా అర్చనను తీసుకోవాలని తెలిపారు. మహిళలు అటు ఇంటిని.. పిల్లలని.. ఉద్యోగాన్ని సైతం



చక్కదిద్దడంలో మొదటి స్థానంలో ఉండి ఇలాంటి అవార్డులు పొందడం మహిళలకే గర్వకారణమని తెలిపారు.అభినందనలు తెలిపిన కమీషనర్ రామదుర్గారెడ్డిదేవరకొండ మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నామని అర్చన కు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ అధికారినిగా అవార్డు రావడం పట్ల శుభాకాంక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి సైతం ప్రజల కోసం సేవలు అందించాలని అప్పుడే ప్రజలు, ప్రభుత్వ అధికారుల నుండి ప్రశంసలు పొందుతారని తెలిపారు.

## రామ్ రామ్ బంజారా సేవ సంఘ్ ఆధ్వర్యంలో తీజ్ పండగ ఏర్పాట్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే తీజ్ పండుగ ఉత్సవాలను రామ్ రామ్ బంజారా సేవ సంఘ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించేందుకు మన దేవరకొండలో ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని రామ్ రామ్ బంజారా సేవా సంఘం అధ్యక్షులు రామావత్ వంశి అన్నారు. ఆదివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 18 నుండి 26 వరకు తీజ్ పండగను స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన సంస్కృతితో కూడుకున్న ఆడబిడ్డలకు ఈ పండగ ఎంతో ప్రాముఖ్యమైనదని ప్రతి ఆడబిడ్డ సాంప్రదాయ దుస్తులతో నిష్ఠతో విత్తనాలను వేయడం మొలకలు వచ్చిన తర్వాత వాటిని ఎత్తుకొని జరిపే గొప్ప గిరిజన ఆడబిడ్డల పండుగని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి వార్డు,గ్రామం, తండా నుండి బంజారా సోదరీమణులు, సోదరులు,యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము. ఈ కార్యక్రమంలోరామ్ రామ్ బంజారా సేవ సంఘ్అధ్యక్షులు. రమావత్ వంశీ ,కార్యదర్శి నేనావత్ మాత్రు,ప్రధాన కార్యదర్శి జాతవత్ జయప్రకాశ్ ,కోశాధికారి నేనావత్ రాజు,నాగార్జున, సోషల్ మీడియా కన్వీనర్ రామావత్ రాంబాబు నాయక్ , మాకట్లల్,శంకర్ వినోద్, నాగరాజు,ఈశ్వర్, తిరుపతి, కిరణ్ ముఖ్యులు పాల్గొన్నారు.



## బహుదొడ్డి స్వరాజ్యం జీవితం”

### నేటి తరానికి ఆదర్శం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 16**

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకురాలు బహుదొడ్డి స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఆదర్శ మని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు ములకలపల్లి రాములు అన్నారు, కొక్కిరేణి గ్రామంలో ఆదివారం బహుదొడ్డి స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలనేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ములకలపల్లి రాములు మాట్లాడుతూ, నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలోనూ తదన అనంతరం జరిగిన ప్రజా ఉద్యమాల్లో బహుదొడ్డి రామారావు కుటుంబ అద్వితమైన పాత్ర పోషించాలని ఆయన కొనియాడారు బహుదొడ్డి స్వరాజ్యం ధనిక రైతుకుటుంబంలో జన్మించినప్పటికీ పేద ప్రజల పక్షపాతిగా సామాజిక అసమానతలకు పక్కకు పెట్టి దళిత బలహీన వర్గాల కుటుంబాలతో కలిసిమెలిసే గొప్ప లక్షణం ఆమె లో దాగి ఉందని ఆయన గుర్తు చేశారు కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమం పైన ఆ నాయకత్వం పైన దాడులు దౌర్జన్యం జరుగుతున్నప్పుడు బహుదొడ్డి స్వరాజ్యం ఇల్లు ఒక పోరాట కేంద్రంగా ఉండేదని ఆయన గుర్తు చేశారు అనేకమంది నాయకులకు కార్యకర్తలకు ఆశ్రయం కల్పించి వారి ఇల్లు నే భోజనం శాలగా మార్చేశారని ఆయన గుర్తు చేశారు సిపిఎం రాజకీయాల్లో ఆమె క్రియాశీలకమైన పాత్ర పోషించే ఆమె




సంపూర్ణమైన విప్లవ జీవితం గడపారాని ఆమె మరణం సిపిఎం పార్టీ ఉద్యమానికి తీరని లోటు అని ఆయన అన్నారు, ఈకార్యక్రమంలో,సభలో రైతుసంఘం రాష్ట్ర కమిటీసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,గ్రామసర్పంచ్ దాసరి శ్రీను, సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు ఎం ముత్యాలు, సిపిఎం గ్రామశాఖకార్యదర్శి నందిగామ సైదులు, గ్రామమాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచులు రావుల పెంట బ్రహ్మం, రేఖ లింగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ సాంబయ్య,ములకలపల్లి సైదులు, ముంత రాములు, మామిడి గురుమూర్తి, డివైఎఫ్ఐ జిల్లాకమిటీ సభ్యులువట్టేపు చిన్న సైదులు, నందిగామ చిన్న రాములు,రావులపెంట శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా బోనాల పండుగ

### బోనమెత్తిన మద్దిరాల

-బోనం అనగా భోజనం మట్టి లేదా రాగి పాత్రలో వండిన పరమాన్నాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు.

-కుండ చుట్టూ పసుపు కుంకుమ వేపాకులు కట్టి దీపం ఉంచుతారు వేపాకు పసుపు క్రిమిసంహారకాలుగా పనిచేసి ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తాయి.



-ఆషాఢ మాసంలో జగదాంబికా అమ్మవారు పుట్టింటికి వస్తుందని ఆ తల్లిని భక్తితో ఆహ్వానిస్తూ ఈ సంబరాలు జరుపుకుంటారు.

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 17**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం మద్దిరాలలో బోనాల పండుగ నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో ఆదివారం అంగ రంగ వైభవంగా బోనాల పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా భక్తురాలు రాంపాక పద్మ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా ఆషాడ మాసంలో ఘనంగా జరుపుకునే బోనాల పండుగ కొత్త కుండలో బెల్లం పాలు కలిపి వండిన అన్నం అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడమే బోనం అంటారు అంటువ్యాధుల నుండి రక్షణ కోరుతూ గ్రామ దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఈ పండుగ నిర్వహిస్తారు పూనకాలు ఊరేగింపులో పాల్గొని భవిష్యత్తును తెలిపే రంగం నిర్వహిస్తారు మైసమ్మ పోచమ్మ ఎల్లమ్మ పోలేరమ్మ వంటి వివిధ రూపాలలో ఉన్న మాతృదేవతలను భక్తులు కొలుస్తారు అమ్మవారి సోదరునిగా భావించే పోతురాజుల విన్యాసాలు డబ్బు చప్పుళ్ళు పండగకు ప్రత్యేక శోభను తెస్తాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో రాంపాక కవిత కొడిశాల రాణి రాంపాక రేష్మ రాంపాక లల్లి రాంపాక కవిత కొడిశాల మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# రైతులపై విధించే యూరియా ట్రాన్స్పోర్ట్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

**రైతులపై విధించే యూరియా ట్రాన్స్పోర్ట్ చార్జీలను ఉపసంహరించుకోవాలి**

**"పాత పద్ధతిలోనే యూరియాను ట్రాన్స్పోర్ట్ చార్జీలు లేకుండా రైతులకు ఇవ్వాలి"**

**"ఆన్లైన్ యాప్ ను రద్దుచేసి ఏ సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు ఆ సొసైటీ పరిధిలోని యూరియా ఇవ్వాలి"**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 16

మునగాల:ప్రభుత్వం రైతుల పైన యూరియా ట్రాన్స్ఫర్ చార్జీలను వసూళ్లు చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని,రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కలకోవ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు సంఘం సమావేశంలో రైతుసంఘం మండలఅధ్యక్ష కార్యదర్శులు చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి,లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కు అందించే యూరియా మీద ట్రాన్స్పోర్ట్ చార్జీలు బస్తా ఒక కంటికి 30 రూపాయలు వసూలు చేయడం సరి అయినది కాదని అన్నారు. మూలిగే నక్క పైన తాటికాయ పడ్డట్టు ఇప్పటికే వేల రూపాయలు ఖర్చుపెట్టి నాట్లు పెట్టిన వర్షాలు కురవక బోరుబావుల కింద నాట్లు పెట్టి న పొలాలు పారక ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఆన్లైన్ యాప్ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవడం తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారని. ఆన్లైన్ పద్ధతి



రద్దుచేసి పాత పద్ధతిలోనే యూరియాను అందించాలని ఏ సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు ఆ సొసైటీ ద్వారా పాస్ బుక్ ఉన్న రైతులకు యూనియన్ పాత ధరల ప్రకారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈకార్యక్రమంలో వైయస్ సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య కార్యదర్శి దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, సిఐటియు మండలకన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం,రైతుసంఘం నాయకులు కలకోవ గ్రామం సర్పంచ్ మండవ వెంకటాద్రి, సుంకరి పిచ్చయ్య, బోళ్ల కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ సిలిండర్లపై అక్రమ వసూళ్లు

**ఒక్కో సిలిండర్పై రూ.200 నుంచి రూ.300 వరకు అదనపు భారం**

**మొద్దునిద్రలో సివిల్ సప్లై అధికారులు.. అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి**

**నేలమర్రి మాజీ కోఆప్షన్ మెంబర్ ఎస్.కె. నభి**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 16

మునగాల:వంటగ్యాస్ సిలిండర్ల పంపిణీలో వినియోగదారుల నుంచి అక్రమంగా అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తున్నప్పటికీ, డెలివరీ సమయంలో సిబ్బంది అదనంగా రూ. 200 నుంచి రూ. 300 వరకు వసూలు చేస్తున్నారని నేలమర్రి గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎస్.కె. నభి ఆరోపించారు.గ్యాస్ సిలిండర్ బుకింగ్ సమయంలో చెల్లించిన మొత్తానికి అదనంగా డెలివరీ బాయ్స్పేరుతోవి నియోగ దారుల నుంచినగదుతీసు కుంటున్నారనిదీనిపై ప్రశ్నించినా సరైన సమాధానం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సిలిండర్ ఇంటి వద్దకు తీసుకువచ్చే సమయంలో అదనపు డబ్బులు ఇవ్వాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో గ్యాస్ సిలిండర్పై అదనంగా రూ. 200 నుంచి రూ. 300 వసూలు చేయడం వినియోగదారులపై మరింత ఆర్థిక భారం మోపుతున్నట్లేనని నభి అన్నారు.





**అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

గ్యాస్ సిలిండర్ల పంపిణీపై సంబంధిత సివిల్ సప్లై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉన్నప్పటికీ, అక్రమ వసూళ్లపై అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. వినియోగదారుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా అదనపు నగదు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్యాస్ డెలివరీకి సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ధర, డెలివరీ చార్జీలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని, వినియోగదారుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్.కె. నభి కోరారు.

**అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాలి**

గ్యాస్ సిలిండర్ డెలివరీలో జరుగుతున్న అక్రమ వసూళ్లపై సివిల్ సప్లై అధికారులు తక్షణమే విచారణ జరిపి, నిజాలు వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. వినియోగదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తున్న డెలివరీ సిబ్బందిపై చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి వసూళ్లు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని ఎస్.కె. నభి కోరారు.

# కొత్త పెన్షన్ కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

**అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సామా వెంకట్ రెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండలంలోని గ్రామాల ప్రజలు కొత్త పెన్షన్ల కోసం అర్హత కలిగిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకట్ రెడ్డి సూచించారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. చేనేత కార్మికులకు. గీత కార్మికులకు. 50 సంవత్సరాల పైబడిన వారు. భర్త చనిపోయిన. 18 నిండిన మహిళలకు ఒంటరి మహిళలు అదేవిధంగా దివ్యాంగులకు రాష్ట్ర డయాలసిస్ రోగులకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబం సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని ముందుకు సాగుతుందన్నారు ముఖ్యంగా ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు. ఉచిత కరెంటు. వంటి పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకట్ రెడ్డి తెలిపారు ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం



చేసుకోవాలని ఆయన కోరారు.

# తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులకు గుడ్ న్యూస్

## ఈనెల 31 వరకు అడ్మిషన్ గడువు పెంపు

నీలగిరి వార్త

ఇంటర్మీడియట్ కోర్సులలో ఇంకా చేరని విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తూ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి గడువు ఈ నెల 15వ తేదీతో ముగిసినప్పటికీ, ప్రవేశాలను పెంచాల్సిన అవసరం ఉందని విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన అభ్యర్థనలకు స్పందిస్తూ బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ గడువును 31వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రకటించారు. ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే గత రెండు నెలలుగా అందు బాటులో ఉన్న సీట్లలో సగం భర్తీ కాకుండానే ఉండిపోవడం గమనార్హం. ఈ దశలో ప్రవేశాలను ఖరారు చేయాలని బోర్డు అధికారులు సమీక్షా సమావేశాల ద్వారా సిబ్బందినికోరుతున్నప్పటికీ, గురుకులాల ప్రాబల్యం ఒక పెద్ద సవాలుగా నిలుస్తోంది. ప్రభుత్వ కళాశాలల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులుకోరుతున్నారు. ప్రభుత్వ కళాశాలలో ప్రశ్నార్థకం. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ప్రభుత్వ ఆధ్వర్యంలోని రెసిడెన్షియల్ సంస్థలతో కలిపి 3200 కళాశాలలు ఉన్నాయి. మొత్తం ప్రభుత్వ ఆధ్వర్యంలోని రెసిడెన్షి యల్ కళాశాలల్లో ప్రవేశాలు బలంగా ఉండగా, ప్రైవేట్ కళాశాలల్లో సంతృప్తి కరంగా ఉన్నాయి. అయితే హాస్టల్ సౌకర్యం లేని ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులను ఆకర్షించడానికి ఇబ్బంది పడుతున్నాయి. వేసవి సెలవుల్లో అధ్యాపకులు ఇంటింటి ప్రచారం నిర్వహించకపోయి ఉంటే, ప్రవేశాల సంఖ్య మరింత ప్రమాదకరంగా ఉండేది. ఆఫ్ లైన్ లోనూ, ఆన్ లైన్ లోను ప్రవేశం పొందవచ్చు. రెండు వారాల పొడిగింపు కారణంగా ప్రవేశాలు పుంజుకుంటాయని అధికారులు ఆశాభావంతో ఉన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు నేరుగా కళాశాలల్లో ఆఫ్లైన్లో ప్రవేశం పొందవచ్చు లేదా తమ విద్యా వివరాలను నమోదు చేసి, తమకు నచ్చిన కళాశాల, కోర్సును ఎంచుకోవడం ద్వారా www.tgbie.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్షలు నిర్వహించవద్దని ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం హెచ్చరించింది. అటువంటి ఉల్లంఘనలు జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# రక్తదానం ప్రాణదానం

**రక్తం అవసరమైతే సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్**

**ఎం. రాజు 8317604358**

దేవరకొండ నీలగిరి వార్త

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాఫ డయాగ్నస్టిక్ సెంటర్ క్రిస్టియన్ కాలనీ దేవరకొండ యందు ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడి ప్రసన్నకుమార్ రక్తదానం అందించి రక్తదాతలకు స్ఫూర్తిగా నిలిచారని ప్రొప్రైటర్ ఎమ్ . రాజు తెలిపారు . శ్రీనిధి డయాగ్నస్టిక్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రక్తదాతలకు సర్టిఫికెట్లను ప్రధానం చేయబడిన సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు ఈ రక్తదాన శిబిరంలో 22 మంది రక్త దానం చేయగా ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రెజర్ ఆఫీసర్ ఏటీవో ఐడి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రక్తం అవసరం ఉన్నవాళ్లు ఉచితంగా ఎం. రాజు సెల్ నెంబర్ 8317604358 కి, ఫోన్ చేసి ఉచితంగా రక్తాన్ని తీసుకోవచ్చని ఏటీవో ఐడి ప్రసన్నకుమార్ తెలిపారు .ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ ను పట్టణంలోని పలువురు ప్రశంసల జల్లులు కురిపించారు.



# మండలకేంద్రంలో నేటినుంచి ప్రజావాణి సమస్యలకు పరిష్కారం"

**ప్రతి ఒక్కరికి అందుబాటులో ప్రజావాణి ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాళ**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 16

మునగాల: ప్రజాసమస్యల పరిష్కారంకోసం,ఇప్పటివరకు జిల్లాకలెక్టరేట్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయంలో అమలు చేస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని,ఇకనుండి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అమలుచేస్తూ,ప్రభుత్వం తాజాగాఉత్తర్వులు జారీ చేసింది, ప్రజావాణి సమయంలో ఎంపీడీవో కార్యాలయంలో, కంప్యూటర్, స్కానర్, ఇంటర్నెట్ సౌకర్యంతో, ప్రత్యేక రిజిస్ట్రేషన్ కౌంటర్ ను,ఏర్పాటుచేశారు, అంతేకాకుండా దివాంగులు, వృద్ధులు,చిన్నపిల్లలతల్లులకు, ప్రాధాన్యం ఇవ్వనున్నారు, ఫిర్యాదులను ప్రత్యేకంగా రూపొందించిన,ప్రజావాణి పోర్టల్ లో నమోదు చేయాలని, తాజా ఆదేశాల్లో పేర్కొన్నారు, ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను,పోర్టల్ లో నమోదుచేసి,సంబంధిత పత్రాలను, అప్లోడ్ చేశాక, దరఖాస్తుదారుడుకి, ప్రత్యేక గ్రీవెన్స్ ఐడి తో రసీదు అందజేయాలి, ఫిర్యాదారులకు సంబంధించిన గ్రీవెన్స్ ఐడి ఇతర వివరాలతో ఎకనాలెడ్జి మెంట్ రసీదు ఇస్తారు, ప్రతి సోమవారం ఫిర్యాదుల స్వీకరణ ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రజలు తమ ఫిర్యాదులను కార్య కార్యాలయానికి వచ్చి అందించాలి, వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాము.



# ఆకట్టుకున్న అక్షయ ఆహోభావాలు

షాద్నగర్, ఆగస్టు 16నీలగిరి వార్త ప్రతినిధి );

కమనీయమైన ఆహో భావాలతో అక్షయ ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ తల్లికి వందనం భరతమాతకు అభివందనం అంటూ 80వ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ ఆదివారం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో చిన్నారులతో నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో షాద్నగర్ పట్టణానికి చెందిన నాట్య నివేదాలయం గురువు భార్గవి శిష్యురాలైన అక్షయ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వందనీయ జనని ఓ భారతి అనే గానం పై ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. నందిత, తేజశ్రీ, యుక్త, ప్రణవి, కల్పన, స్నేహ, సాయి సుదీక్ష, తను, ఆద్విత్రీ, చార్విని మొదలగు చిన్నారులు తమ నృత్యాలతో పలువురి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువు భార్గవి, చిన్నారులను మేమెంటో, ప్రశంసా పత్రాలతో సత్కరించి అభినందించారు.



# పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి అభినందనలు

**కొవ్వూరు నీలగిరి వార్త**

కొవ్వూరు మండలం పెనకానమెట్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2025--2026 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని తాడి హర్షిత ప్రతిభను గుర్తించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అద్భుతమైన ప్రతిభ కనబరిచిన హర్షితను ప్రోత్సహించేందుకు జనసేన పార్టీ ముందుకు వచ్చింది.
ఈ సందర్భంగా జనసేన పార్టీ తరపున నాయకులు అచ్యుత రాయుడు విద్యార్థిని హర్షితకు రూ. 10,116 నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడానికి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఇలాంటి ప్రోత్సాహకాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్, జనసేన ఎంపీటీసీ పసలపూడి తాతారావు, మైగాపుల బాలకృష్ణ డి సోమలక్ష్మి కూటమి నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. "గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న. విద్యార్థులను ప్రోత్సహించడానికి జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుంది" అని అచ్యుత రాయుడు కొనియాడారు. పేద విద్యార్థులను, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచే ప్రతిభావంతులను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం



అందిస్తున్న జనసేన నాయకుడు అచ్యుత రాయుడిని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు మనస్ఫూర్తిగా అభినందించారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగానికి, విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేస్తున్న నాయకుల చొరవను అందరూ కొనియాడారు.

# లాడ్జి, ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం.. అభినందించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**




కొవ్వూరు పట్టణంలోని ఫ్యాక్టరీ రోడ్లో అత్యంత ఆధునిక హంగులతో, విశాలమైన వసతులతో నూతనంగా నిర్మించిన కోట్ల వి3 గ్రాండ్ లాడ్జి మరియు ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ వేడుక ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కొవ్వూరు పట్టణంలో ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఇంతటి అద్భుతమైన అధునాతన వసతులతో భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. సుందరమైన రూపకల్పన, నాణ్యమైన నిర్మాణ ప్రమాణాలు మరియు విశాలమైన హంగులతో రూపుదిద్దుకున్న ఈ నూతన భవనం పట్టణానికే ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. ఇలాంటి అత్యాధునిక సదుపాయాలు అందుబాటులోకి రావడం పట్టణ అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. నూతన సంస్థ దినదినభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలను అందిస్తూ మరింత ఎత్తుకు ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు, యజమాని కోట్ల వీరరాఘవులు వంశి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి మరపట్ల కళాధర్ చక్రవర్తి, నాళం శ్రీనివాసరావు, మద్దుల సత్యనారాయణ తదితరులతో పాటు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# "ప్లాన్-సి ఆన్.. గేమ్ మొదలైందా?




## పెద్దకడబూరులో ఒక్క అడుగు..
## మంత్రాలయంలో మరో అడుగు.. స్థానిక ఎన్నికల ముందు మారుతున్న రాజకీయ లెక్కలు!

**పెద్దకడబూరు, టుడే:**

ఇంతకాలం రాజకీయాల్లో చాలా చూసిన నాయకుడు.. ఇప్పుడు ఏం చేస్తున్నారు? పదవి ఉంది.. గుర్తింపు ఉంది.. కానీ దృష్టి మాత్రం మరోచోట! రాబోయే స్థానిక ఎన్నికల ముందు తనను నమ్ముకున్న కార్యకర్తలే తన అసలు బలమని భావిస్తూ కొత్త లెక్కలు వేస్తున్నారా? పెద్దకడబూరు మండలంలో ఇప్పుడు ఇదే చర్చ.

**'ప్లాన్-సి' మొదలైందంటున్నారు.. కానీ ఆ ప్లాన్ ఏంటి?**

మండలంలోని సుమారు 24 గ్రామాల్లో పార్టీ పరిస్థితి, నాయకుల బలం, కార్యకర్తల సమస్యలు.. ఇలా ఒక్కో గ్రామంపై దృష్టి పెడుతున్నారనే ప్రచారం మొదలైంది. ఎన్నికల తేదీ ప్రకటించిన తర్వాత పరుగులు పెట్టడం కాకుండా.. ముందుగానే గ్రామాల్లో బలాన్ని తయారు చేసుకోవాలన్నదే అసలు లెక్క అని ఆయన వర్గం చెబుతోంది.

**ఒక కార్యకర్త కోసం మంత్రాలయం వెళ్లినప్పుడు.. అసలు కథ బయటపడింది!**

ఇటీవల కల్లుకుంట గ్రామానికి చెందిన ఓ కార్యకర్తకు మంత్రాలయంలో ఉన్న స్థలానికి సంబంధించి సమస్య తలెత్తింది. స్థలం తనకు సంబంధించినదేనని చెబుతున్న సమయంలో కొందరు అక్కడ బోర్డు ఏర్పాటు చేయడంతో వివాదం ఏర్పడినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో వైసీపీ, టీడీపీకి చెందిన కొందరు నాయకుల పాత్ర ఉందనే సమాచారం కూడా రాజకీయ వర్గాల్లో వినిపించింది.
సాధారణంగా ఇలాంటి వివాదాల్లో దూరంగా ఉండటం ఒక పద్ధతి. కానీ విషయం తన కార్యకర్తకు సంబంధించినదని తెలియడంతో "ముందు సమస్య ఏంటో చూద్దాం" అంటూ స్వయంగా మంత్రాలయానికి వెళ్లడం ఇప్పుడు చర్చకు కారణమైంది.
అక్కడికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడారు. సంబంధిత వ్యక్తులతో మాట్లాడారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు అక్కడే ఉండి వ్యవహారాన్ని పర్యవేక్షించారు.
కార్యకర్త సమస్య ముగిసే వరకు అక్కడి నుంచి కదలకుండా ఉండటం.. ఇప్పుడు మండలంలో 'ప్లాన్-సి'కి మొదటి ఉదాహరణగా చెప్పుకుంటున్నారు.
ఇది ఒక్క స్థలం కోసం జరిగిన పోరాటమా? లేక మెసేజ్‌నా?
ఇక్కడే రాజకీయ చర్చ మొదలైంది.
ఒక కార్యకర్తకు సమస్య వస్తే నాయకుడు స్పందిస్తే.. ఆ కార్యకర్తతో పాటు గ్రామంలోని మరో పది మంది కూడా ఆ నాయకుడి వైపు చూస్తారు. అదే రాజకీయ బలం. అందుకే "కార్యకర్తను ఎన్నికల సమయంలో గుర్తుపెట్టుకోవడం కాదు.. కష్టంలో ఉన్నప్పుడు గుర్తుపెట్టుకోవాలి" అనే లెక్కతోనే ముందుకు వెళ్తున్నారనే చర్చ ఉంది. ఇది నిజంగా 'ప్లాన్-సి' అయితే.. దాని లక్ష్యం ఒక్క ఎన్నిక కాదు. గ్రామాల్లో తనను నమ్ముకున్న నాయకులను నిలబెట్టడం, కార్యకర్తలకు అండగా ఉండడం, స్థానిక ఎన్నికల నాటికి బలమైన టీమ్‌ను సిద్ధం చేయడం అనే మూడు అంశాల చుట్టూ ఈ వ్యూహం తిరుగుతోందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**ఇన్‌చార్జికి వెళ్లే సంకేతం కూడా ఇదే!**

నియోజకవర్గంలో నాయకత్వం ఒక వైపు.. మండలంలో గ్రామస్థాయి బలం మరో వైపు. ఈ రెండూ కలిస్తే పార్టీకి బలం. విడిపోతే మాత్రం ఎన్నికల సమయంలో లెక్కలు మారే అవకాశం ఉంటుంది.
అందుకే పెద్దకడబూరులో జరుగుతున్న ఈ పరిణామాలను నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేందర్‌రెడ్డి కూడా ఒక రాజకీయ సంకేతంగా గమనించాల్సిన పరిస్థితి ఏర్పడిందనే చర్చ వినిపిస్తోంది.
ఎందుకంటే గ్రామంలో కార్యకర్తను ఎవరు నిలబెట్టారు? సమస్య వచ్చినప్పుడు ఎవరు అండగా ఉన్నారు? ఎన్నికల సమయంలో ఆ కార్యకర్త ఎవరి మాట వింటాడు? అన్నది రాజకీయాల్లో చిన్న విషయం కాదు.

**వైసీపీకి కూడా ముందస్తు అలర్ట్?**

ఇక ప్రతిపక్ష వైసీపీకి కూడా ఇది సాధారణ పరిణామం కాదనే చర్చ టీడీపీ వర్గాల్లో వినిపిస్తోంది. కూటమి శ్రేణుల్లో గ్రామస్థాయిలో కార్యకర్తలను ముందుగానే సమీకరించి, సమస్య వచ్చినప్పుడు నాయకత్వం అండగా నిలబడితే.. స్థానిక ఎన్నికల్లో పోటీ మరింత గట్టిగా మారే అవకాశం ఉంది. అంటే ఎన్నికల ముందు జెండాలు, బ్యానర్లు కట్టడం ఒక లెక్క.. ఎన్నికలకు ముందే కార్యకర్తల నమ్మకాన్ని సంపాదించడం మరో లెక్క. ప్రస్తుతం పెద్దకడబూరులో రెండో లెక్క మొదలైందా? అన్నదే ఆసక్తి.

**ఇంతకీ ఈ 'ప్లాన్-సి' వెనుక ఉన్నది ఎవరు?**

మండలంలో ఎన్నో రాజకీయ ఒడిదుడుకులు చూసినా తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలతో సంబంధాన్ని కొనసాగిస్తూ వస్తున్న వ్యక్తి.

**ఆయనే నరవ రామకాంత్‌రెడ్డి.**

ప్రస్తుతం రాష్ట్ర రైతు అధికార ప్రతినిధిగా బాధ్యతల్లో ఉన్న ఆయన.. రాబోయే స్థానిక ఎన్నికల్లో తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు అండగా నిలవడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నారనే చర్చ ఉంది. ప్లాన్-సి పేరు బయటకు వచ్చింది.. మంత్రాలయం ఘటనతో దాని మొదటి సంకేతం కనిపించింది..
ఇక అసలు లెక్క ఎన్నికల బరిలో బయటపడుతుందా?
పెద్దకడబూరు మండల రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్‌టాపిక్.

# పశివేదలలో మానవ హక్కుల అవగాహన సదస్సు

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం పశివేదల గ్రమంలోని సీజీఎం చర్చ్ ఆవరణంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ మైనార్టీ వింగ్ జనరల్ సెక్రెటరీ బిషప్ కైకరపు జోసఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సదస్సులో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ సురేష్ కుమార్, ఉమెన్ వింగ్ ప్రతినిధి డాక్టర్ ఫిలోమిన లు రిసోర్స్ పర్సన్స్ గా హాజరై ప్రజలకు మానవ హక్కులపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా అవినీతి నిరోధక చట్టం, పోక్సో యాక్ట్, కన్స్యూమర్ ఫోరమ్, బ్యాంకు సంబంధిత లావాదేవీలు, సమాచార హక్కు చట్టం, పోలీస్ స్టేషన్లలో అనుసరించాల్సిన విధానాలు, రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల పరిరక్షణ, వివిధ ఆర్టికల్స్ మరియు సెక్షన్ల ప్రాముఖ్యతను వివరించారు.
ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. ప్రసన్నరాజు, క్రిస్టియన్ మైనార్టీ వింగ్ బిషప్ పరిశుద్ధ బాబు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## రంగశాయిపేట్ లో భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా.

# 42వ డివిజన్ బిజెపి నాయకుల ఘన నివాళి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా రక్షాపేట 42వ డివిజన్ బిజెపి శ్రేణులు వాజ్పాయ్ దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ రహదారుల నిర్మాణంతో దేశాన్ని అభివృద్ధి పరుగులు పెట్టించి, ప్రజల గుండెల్లో గొప్ప నాయకుడిగా కీర్తి గడించిన దార్శనికుడు, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా 42వ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు ఘటించారు.. ఈ కార్యక్రమం లో ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపెళ్లి అర్జున్ గౌడ్ జిల్లా నాయకులు బక్కి రంజిత్, దూడ పరమేష్,చాపల నాగరాజు, అరె కార్తీక్, దారబోయిన అనిల్, ఇమ్మడిశెట్టి కిషన్, గుండు రాజు తదితరులు పాల్గొన్నారు.



# 22 నుంచి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయం**

**సుబ్లేడులో షోయబుల్లా ఖాన్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభం**

**నియోజకవర్గాల వారీగా కొనసాగనున్న యాత్ర**

**విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు ఖదీర్, శ్రీనివాసరెడ్డి పిలుపు**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు 16:

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం ఈనెల 22వ తేదీ నుంచి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్ - 2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ మేరకు తీర్మానించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా పాదయాత్ర నిర్వహించాలని తలపెట్టినట్లు చెప్పారు. నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు, కవి షోయబుల్లా ఖాన్ వర్ధంతిని పురస్కరించుకొని పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని అయన విగ్రహం వద్ద నుంచి ఈ పాదయాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. సుబ్లేడులో మొదలయ్యే ఈ పాదయాత్ర అక్కడి నుంచి నేరుగా తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండల కేంద్రాలతో పాటు ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలో కొనసాగుతుందని వివరించారు. ఆయా ప్రాంతాల్లోని జర్నలిస్టులతో కలిసి సాగే ఈ పాదయాత్రకు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలపాల్సిందిగా కోరారు. ఇళ్ల స్థలాల సాధన కోసం నియోజకవర్గాల వారీగా సాగే ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.

# ప్రజా పోరాటాల బలోపేతమే మార్పుకు నాంది.

**దోపిడి విముక్తికి మార్క్సిజమే మార్గం.**

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలను బలోపేతం చేయడమే మార్పుకు నాంది పలుకుతుందని, మానవాళి దోపిడి విముక్తికి మార్క్సిజన్ ఏకైక మార్గమని ఆ దిశలో పార్టీని నిర్మించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి కోరారు. ఆదివారం భారత మార్క్సిస్టు కమ్యునిస్టు పార్టీ ఐక్య- ఎం సి పి ఐ (యు ( వరంగల్ జిల్లా ఏకీకరణ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ వంగల రాగసుధ, మాలోతు సాగర్, భాసికార్ల రమేష్ అధ్యక్ష వర్గంగా వరంగల్ ఓంకార్ భవన్ ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి ప్రారంభ సూచకంగా పార్టీ పతాకాన్ని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సింగతి సాంబయ్య ఎగురవేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ పాలకవర్గ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ విధానాలు ప్రజా కంటకంగా మారాయని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజాధనాన్ని కొల్లగొట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నాయని మరోవైపు పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని, పని దినాలు కనీస వేతనాలు పడిపోయి నిత్యవసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ఆయా బాధిత ప్రజానీకాన్ని సమీకరించి పోరాడాలని తద్వారా పార్టీని ప్రజాసంఘాలను బలోపేతం చేయాలని కోరారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మతం ముసుగులో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ విభజన రాజకీయాలు సృష్టిస్తూ దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారి శక్తులకు కట్టబెడుతూ ఆదాని అంబానీ లాంటి వ్యక్తులకు అనుకూలంగా సామ్రాజ్యవాద అమెరికా లాంటి దేశాలకు తొత్తుగా మారిందని ఆందోళన వ్యక్తం




చేశారు. ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ వామపక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజాసంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరవీరులకు సంతాపాన్ని, పార్టీ నిర్మాణ రిపోర్టును ప్రవేశపెట్టగా సమావేశం ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఐక్య ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పాడిన పాటలు అలరించాయి. ఈ సమావేశంలో పార్టీ కేంద్రకం సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు ముక్కెర రామస్వామి నాగెల్లి కొమురయ్య కనకం సంధ్య సింగతి మల్లికార్జున్ మాలి బాబురావు సుంచు జగదీశ్వర్ మహమ్మద్ రాజా సాహెబ్ లతోపాటు వివిధ మండలాల నుంచి ప్రాతినిధులు పాల్గొన్నారు.

# వాగ్గు ఫౌండేషన్ ఆధ్వర్యంలో.

# ఘనంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం.

**ఘనంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్‌లోని వాగ్గు ఫౌండేషన్ చైర్మన్ శైలజ వగ్గు రోహిణి వాగ్గు దీపిక ఆధ్వర్యంలో ఆదివారం, 16 ఆగస్టు న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఖమ్మం రోడ్, వాల్‌మార్ట్ ఎదురుగా ఉన్న ఓరుగల్లు ఐ హాస్పిటల్లో ఈ శిబిరం జరిగింది. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, నేత్ర సంబంధిత వైద్య సేవలు మందులు కంటి డ్రాప్స్ ఉచితంగా . డా. వాగ్గు శ్రీకుమార్, మీా (రాజూప్ట్రేష్టుశ్రీఎశీశ్రీశీస్త్రఎ), ప్రొఫెసర్ ఆఫ్ ఆప్తాల్మాలజీ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల, వరంగల్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడ్డం భాస్కర్, ప్రొఫెసర్ రిటైర్డ్ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, బేతి అశోక్ బాబు, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, డి. ఆనంద్, న్యాయవాది శివశంకర్, డాక్టర్ జగదీష్, జూ అఖిల్, పాటల రవి, బూరుగుపల్లి శ్రీనివాస్, అమర్ కట్టిపరీక్షలకు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు బేతి అశోక్ బాబు మాట్లాడుతూ, కంటి ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా నేత్ర పరీక్షలు, వైద్య సేవలు అందించడం




అభినందనీయమని అన్నారు. వాగ్గు ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు ప్రశంసించారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. వాగ్గు ఫౌండేషన్ -- "విజన్ నుంచి వికాసం, మానవ సేవే లక్ష్యం" అన్నారు

# పేదలకు ఉచిత వైద్యం అందించడమే ధ్యేయం బొంగునూరి కిషోర్ రెడ్డి

**దుండిగల్ తండా-2 లో ఘనంగా 56వ బి కే ఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం**

నీలగిరి వార్త.:

పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడమే తన ఏకైక లక్ష్యమని రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్, బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 296 డివిజన్ పరిధిలోని దుండిగల్ తండా-2లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 56వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ని ప్రతీ ఒక్కరికీ మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు




చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి కే ఆర్ టీమ్ సభ్యులు రాజేష్ నాయక్, నర్సింహారెడ్డి, గణేష్ నాయక్, ఆకాష్, కృష్ణ, మహేష్, సందీప్, రిజ్వాన్, స్థానిక ప్రజలు మరియు నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.

## ఘనంగా 8వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోనెల రవీందర్ మాట్లాడుతూ దేశం బాగుండాలి రైతులు బావుండాలి అందులో మన రైస్ మిల్లర్లు ఉండాలని కోరుచున్నారు అలాగే రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బూరెల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ పుణ్యభూమి అన్నం పెడుతుంది ఆ గాలి మనిషికి ప్రాణం పోస్తుంది త్రివర్ణ పతాకం మన గౌరవాన్ని పెంచుతుంది ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు గౌరవ అధ్యక్షులు తోట సంపత్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజయ్య జిల్లా రైస్మిల్లందరూ 80వ స్వాతంత్ర దినోత్సవ పాల్గొని దిగ్విజయం చేశారు.



## 40వ డివిజన్లో మాజీ కార్పొరేటర్ మరుపల్లి రవి ఆధ్వర్యంలో.

## ఘనంగా 80వ స్వాతంత్ర వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎంతోమంది త్యాగదనుల ఫలితంగా మనకు బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొంది మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరు పల్ల రవి అన్నారు 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి త్రివర్ణ పతాకాన్ని మున్నూరు కాపు సంఘం కార్యాలయము సతీష్ సెంటర్ రుద్ర మాంబ జంక్షన్ ఉర్సు ప్రతాప్ నగర్లలో ఎగరవేసి మాట్లాడినారు మరుపల్ల రవి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం రావడానికి అనేక పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులు ఎంతోమంది ఉన్నారని దేశానికి ఎప్పుడైనా క్లిష్ట పరిస్థితులు ఏర్పడినచో వారి ఆశయాలను కొనసాగించి మన దేశాన్ని కాపాడు కొని అన్ని రంగాలలో ముందు పోవడానికి ప్రయత్నించాలన్నారు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మున్నూరు కాపు సంఘం నాయకులు ఆకుతోట సదానందం ఆకు తోట సుధాకర్ ఆకుతోట మల్లేశం సుధాకర్ ఆకుతోట ప్రవీణ్ ఆకు తోట రమేష్ ఆకుతోట రాజు బండారి నవీన్ వనం సుధాకర్ వీర జవాన్ సతీష్ ట్రస్ట్ మెంబర్లు నర్మెట కుమార్ స్వామి మాడిశెట్టి సుజాత నర్మెట అక్షయ్ మరుపల్ల గౌతం మరుపల్ల దీక్షిత్ మాటేటి శ్యాంప్రసాద్ మాటేటి రజిత చీర అశోక్ పరిమెల సమ్మయ్య గుడిమల్ల రాజేంద్రన్ మీరీ పెల్లి సంతోష్ కోరే కవిత పరిమెల శ్రీలత లు ఉన్నారు.



## ఎనుగల్లు గ్రామ దేవత పోచమ్మ కు శ్రావణ మాస సందర్భంగా.

## గ్రామ ప్రజలు వైభవంగా పూజలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం ఏనుగల్లు గ్రామ గ్రామదేవత శ్రీ పోచమ్మ అమ్మవారికి గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా అమ్మవారికి పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు . ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కర్నె రవీందర్ , మండల ఉపాధ్యక్షుడు తౌర్రి లక్ష్మణ్ యాదవ్, రావుల అంజయ్య, గడ్డం లింగమూర్తి, పెండ్యాల రవి, మొద్దునూరు పాపయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సుఖశాంతులు, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, గ్రామం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు.



# వరంగల్ గడ్డకు గొప్ప చరిత్ర, పోరాట స్ఫూర్తి.

ప్రజా చైతన్యానికి ప్రతీక సీఎం రేవంత్‌రెడ్డి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తోంది.

అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

రానున్న ఎన్నికల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మరింత భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చిన ముఖ్య మంత్రి.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ గడ్డకు గొప్ప చరిత్ర, పోరాట స్ఫూర్తి, ప్రజా చైతన్యం ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన మహనీయులు, తమ జీవితాలను సర్వం త్యాగం చేసిన ఎందరో ఉద్యమకారులు ఈ ప్రాంతం నుంచి వచ్చారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే, పోరాడే చైతన్యం వరంగల్ ప్రజల సొంతమని అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన-- ప్రగతి బాట విజయోత్సవ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకుముందు ముఖ్యమంత్రి దాదాపు రూ.484 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పరకాలలో నిర్వహించిన ప్రజాపాలన-- ప్రగతి బాట సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాకతీయుల ఘన చరిత్రకు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి, ప్రజా పోరాటాలకు వరంగల్ ప్రాంతం నిదర్శనంగా నిలిచిందన్నారు. వరంగల్ గడ్డ చైతన్యానికి ప్రతీక కాకతీయుల పాలన, వారి నిర్మాణాలు, చారిత్రక వారసత్వం వరంగల్ ప్రాంత గొప్పతనానికి ప్రతీకలని సీఎం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్, దాశరథి వంటి మహనీయులు ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు. ప్రజల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవకులుగా పనిచేయాలని, ప్రజలపై ఆధిపత్యం చెలాయించే భావన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సీఎం స్పష్టం చేశారు. ప్రజల చైతన్యమే ప్రజాస్వామ్యానికి బలమని అన్నారు. భారీ అప్పుల భారం ఉన్నా సంక్షేమానికి పెద్దపీట గత ప్రభుత్వం రాష్ట్రంపై భారీగా అప్పుల భారాన్ని మిగిల్చినప్పటికీ, ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకెళ్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను క్రమబద్ధీకరిస్తూనే రైతులు, మహిళలు, నిరుపేదలు, యువత, అణగారిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. మహిళలు స్వయంగా వ్యాపారాలు నిర్వహించేందుకు పెట్రోల్ బంకులు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. మహిళల చేతుల్లో ఆర్థిక వనరులు ఉంటే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు పిల్లల విద్య, వైద్యం, గృహ అవసరాల్లో వారు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలరని అన్నారు. రాష్ట్రంలోని 8 వేల గ్రామాల్లో ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు నిరుద్యోగ యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీఎం అన్నారు. వివిధ శాఖల్లో ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేశామని, మిగిలిన ఖాళీలను కూడా దశలవారీగా భర్తీ చేస్తామని తెలిపారు. యువత ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పోటీ పరీక్షలకు సమర్థంగా సిద్ధం కావాలని సూచించారు. యువత ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని భరోసా ఇచ్చారు. సామాజిక న్యాయమే ప్రజాపాలన లక్ష్యం ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళలు, పేదలు, అణగారిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు కల్పించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమన్నారు. కుటుంబ ప్రయోజనాలకు కాకుండా సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తూ పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి ఫలాలను సమానంగా అందుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోం దన్నారు. వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. వరంగల్ ప్రాంతంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమ్మక్క--సారలమ్మ దేవతల చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ప్రాంతాల అభివృద్ధికి కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ ముందుకుప్రజా పాలనలో ఒక్కో సమస్యను గుర్తిస్తూ, ఒక్కో సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారం, ఆశీర్వాదంతో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని సీఎం పేర్కొన్నారు. రైతు, మహిళ, యువత, నిరుపేదలు, అన్ని వర్గాల సంక్షేమం-- అభివృద్ధే ప్రజాప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూపేదల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. పరకాలలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి బాట విజయోత్సవ సభలో మంత్రి ప్రసంగించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను వేగంగా చేపడుతోందన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని ఎక్కడా విస్మరించకుండా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. పరకాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ.400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం ప్రభుత్వ అభివృద్ధి సంకల్పానికి నిదర్శనమన్నారు. దశాబ్దాలుగా వరంగల్ ప్రజలు కోరుకుంటున్న మామునూరు విమానాశ్రయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో సాకారం చేస్తున్నామని మంత్రి తెలిపారు. భూసేకరణ కోసం రూ.300 కోట్లకు పైగా ఖర్చు చేసి చర్యలు చేపట్టామని, రాబోయే రెండేళ్లలో మామునూరు విమానాశ్రయాన్ని పూర్తి చేసి



విమాన సర్వీసులు ప్రారంభించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వరంగల్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.5,700 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నామని మంత్రి చెప్పారు. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగానికి కీలకమైన దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. సుమారు రూ.6,000 కోట్లకు పైగా వ్యయంతో కొనసాగుతున్న దేవాదుల ప్రాజెక్టును ప్రజా ప్రభుత్వ హయాంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో భారీగా అప్పులు చేసినప్పటికీ పేదల కోసం తగిన సంఖ్యలో ఇళ్లు నిర్మించలేదని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌తో కలిపి రెండు విడతల్లో 8 లక్షల ఇళ్లు మంజూరు చేసి, ఇప్పటికే 2 లక్షలకు పైగా ఇళ్లను పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన ఇళ్లను కూడా వేగంగా పూర్తి చేసి పేదల ఆత్మగౌరవాన్ని నిలబెడతామని చెప్పారు.

తెలంగాణ ఉద్యమానికి వరంగల్ గడ్డ ప్రధాన కేంద్రంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేశామని, ఆ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేస్తున్న కృషికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి ప్రజాప్రతినిధుల అభ్యర్థనలకు సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారని మంత్రి తెలిపారు. వరంగల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ పరకాల ప్రాంతానికి గొప్ప చరిత్ర, పోరాట స్ఫూర్తి ఉందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో భూమికి ,భుక్తికి పరకాల ప్రాంత ప్రజలు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. 1947 సెప్టెంబర్ 2న స్వాతంత్ర్య ఉద్యమకారులపై జరిపిన దాడిలో 25 మంది స్వాతంత్ర్య సమరయోధులు అమరులయ్యారని, వారి త్యాగాలను పరకాల ప్రజలు ఎన్నటికీ మరువలేరని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రకు ప్రతీకగా నిలిచేలా మాజీ గవర్నర్, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జయన్ననేని విజయసంఘరావు ప్రత్యేక కృషితో, ఆయన సతీమణి జయన్ననేని చంద్రమ్మ పేరుతో 2003లో అమరధామం నిర్మించారని గుర్తు చేశారు. పరకాల అమరధామాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటక ప్యాకేజీలో భాగంగా చేర్చి ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అమరుల త్యాగాలు, పరకాల చారిత్రక పోరాటాలను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా అమరధామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. పరకాల గతంలో తాలూకా కేంద్రంగా ఉన్నప్పటికీ, కాలక్రమంలో పరిపాలనా హోదాల్లో వచ్చిన మార్పుల కారణంగా ప్రాంత అభివృద్ధిపై ప్రభావం పడిందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పరకాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. పరకాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రతిసారీ సానుకూలంగా స్పందిస్తున్నారని, ఈరోజు ప్రకటించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలే అందుకు నిదర్శనమన్నారు. పరకాల ప్రాంతానికి సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యా, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. పరకాలలో 100 పడకల ఆసుపత్రికి గతంలో శంకుస్థాపన జరిగినప్పటికీ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రూ.11.60 కోట్లు విడుదల చేయడంతో పనులు తిరిగి ప్రారంభమయ్యాయని తెలిపారు. నేడు అదే 100 పడకల ఆసుపత్రి పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం పరకాల ప్రజలకు గర్వకారణమని అన్నారు.

మహిళల ఆర్థిక సాధికారతకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యానికి అనుగుణంగా పరకాల నియోజకవర్గంలో హింద్రా డెయిరీ ఏర్పాటు ఆలోచనను 2024 డిసెంబర్ నుంచే ముందుకు తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా హింద్రా డెయిరీకి శంకుస్థాపన జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం సుమారు 2,000 మంది సభ్యులతో ప్రారంభమవుతున్న ఈ కార్యక్రమాన్ని రాబోయే రోజుల్లో విస్తరించి 40,000 కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చేలా కృషి చేస్తానని తెలిపారు. పరకాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని, ముఖ్యమంత్రి నిర్దేశించిన మహిళా ఆర్థిక సాధికారత లక్ష్యాన్ని పరకాల నియోజకవర్గంలో విజయవంతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. పరకాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పరకాల టౌన్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ జిల్లా అభివృద్ధి, విద్యార్థులు, యువత, మైనార్టీల సంక్షేమానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి ని కోరినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న మైనార్టీ విద్యార్థులు, యువతకు ఉపయోగపడేలా మైనార్టీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత కోచింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిగ్రీ, బీటెక్ పూర్తి చేస్తున్న పలువురు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు కళాశాల యాజమాన్యాలకు అందకపోవడంతో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వరంగల్ జిల్లాలో కళలు, సాంస్కృతిక కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు వరంగల్ జిల్లాకు కళాక్షేత్రం కేటాయించాలని కోరుతూ అలాగే పలు అంశాలను సీఎం రేవంత్ తో చర్చించాము అని అయూబ్ తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, యువత మైనార్టీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన.

### వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ములుగు జిల్లా మేడారం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘన స్వాగతం పలికారు. మేడారం హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతించారు. అలాగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ కి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు.

అనంతరం ములుగు, పరకాల నియోజకవర్గాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంబోత్సవాలు, శంకుస్థాపనల తర్వాత పరకాల నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ భహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గడ్డం ఇందుప్రియ

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: హైదరాబాద్:**

కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు కుమార్తె జోనిట వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వివాహ వేడుకకు హాజరైన ప్రముఖులు నూతన వధూవరులకు దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని

# ఆగస్టు 20న కలెక్టరేట్ ముందు సిపిఎం ధర్నా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కామారెడ్డిలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను గుర్తించి ప్రత్యేక నియామక క్యాలెండర్ ప్రకటించాలని, నిరుద్యోగు లకు వయోపరిమితి సడలింపుతో పాటు పోటీ పరీక్షలకు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు.

ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 2014లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, 12 సంవత్సరాలు గడిచినా ఆ హామీని నెరవేర్చలేకపోయిందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని, రెండున్నరేళ్లు గడుస్తున్నా కేవలం 16 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ, హాస్టళ్లలో ఉంటూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోందని తెలిపారు. కనీసం ప్రభుత్వేతర రంగాల్లోనైనా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ, ఉపాధి సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 20న కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్, మోతీరామ్, కొత్త నరసింహులు, అరుణ్ ,రేణుక ,రాజనర్సు, దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# ఇటలీలో సత్తా చాటిన కామారెడ్డి బిడ్డ రిశ్వితకు ఘన సన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇటలీలో సత్తా చాటిన కామారెడ్డి బిడ్డ రిశ్వితకు ఘన సన్మానం. ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన రిశ్వితకు ఘన సన్మానం.

ఇటలీ వేదికగా జరిగిన ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించి, దేశం గర్వించేలా చేసిన కామారెడ్డి బిడ్డ రిశ్విత సుంచనకోటను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా సన్మానించారు. ఆదివారం కామారెడ్డిలోని నియోజకవర్గ కార్యవర్గ కార్యాలయంలో ఈ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రిశ్వితను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై పట్టుదల, కృషి ద్వారా పతకం సాధించడం తెలంగాణ యువతకు, ముఖ్యంగా క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. భవిష్యత్తులో రిశ్విత మరెన్నో విజయాలు సాధించి దేశానికి మరింత పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. క్రీడా ప్రస్థానంలో ఆమెకు ఎల్లప్పుడూ తగిన ప్రోత్సాహం, సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. తనను సన్మానించి, ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహిస్తున్న షబ్బీర్ అలీకి రిశ్విత సుంచనకోట ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహం ద్వారా మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించేందుకు మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, నాయకులు ఐరేనీ సందీప్ కుమార్, సుదర్శన్, గోనె శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సేవా హస్తం

### 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ అడ్విలింగాల్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యా కిట్ల పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్విలింగాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేశారు. వంగపల్లి లచ్చమ్మ గారి జ్ఞాపకార్థం వారి మనుమడు వంగపల్లి కాశీనాథ్ విద్యార్థులకు విద్యా కిట్లను అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి కూడా తన వంతు సహకారం అందించేందుకు కాశీనాథ్ ముందుకు వచ్చారు. పాఠశాలలోని తరగతి గదులకు రంగులు వేయించేందుకు అవసరమైన సహకారం అందిస్తానని ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాసంస్థ అభివృద్ధికి తన వంతు చేయూత అందించాలనే ఆయన సంకల్పాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా వంగపల్లి కాశీనాథ్ మాట్లాడుతూ, “అడ్విలింగాల్ ఆనంద విజ్ఞాన నిలయమైన ఈ పాఠశాల రూపంలో నాకు ఒక కుటుంబం లభించింది. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలి. మంచి విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి” అని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి ఎటువంటి ఆర్భాటం లేకుండా స్వచ్ఛందంగా సహకరిస్తున్న వంగపల్లి కాశీనాథ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపికను అందజేసి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ, “విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు వచ్చి సహకరిస్తున్న దాతల సేవలు ఎంతో విలువైనవి. విద్యార్థులకు అందించే ప్రతి చిన్న సహాయం వారి భవిష్యత్తులో పెద్ద మార్పుకు కారణమవుతుంది. కాశీనాథ్ గారి సేవా దృక్పథం సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలమర్రి శివ నరసింహారావు మాట్లాడుతూ, “విద్యార్థుల భవిష్యత్తుకు అందించే ప్రతి సహాయం సమాజ భవిష్యత్తుకు పెట్టుబడి” అని అన్నారు. విద్యార్థులకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్న దాతలను పాఠశాల తరపున అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపడంతో పాటు, విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడటం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. విద్యార్థుల చేతుల్లో పుస్తకాలు.. వారి కళ్లలో భవిష్యత్తు కలలు.. ఆ కలలకు అండగా నిలిచే సేవా హస్తాలు – ఇదే నిజమైన దేశభక్తికి అర్థం. విద్యార్థుల భవిష్యత్తు కోసం వంగపల్లి కాశీనాథ్ అందించిన ఈ సహకారం పాఠశాల కుటుంబానికి మరువలేని జ్ఞాపకంగా నిలిచింది.




# మానవత్వం చాటుకున్న కుటుంబం

### శునకం ఆత్మకు శాంతిని చేకూర్చాలని.....

### అనాథ పిల్లలకు అన్నదానం చేసిన యజమానులు.....

**నీలగిరి వార్త**

ఆర్మూర్, సమాజంలో తల్లిదండ్రులను సొంత పిల్లలే పట్టించుకోని పరిస్థితులు, సాటి మనిషి పట్ల జాలి, దయ కరువై మానవత్వం మంట కలిసిపోతున్న తరుణంలో ఒక కుటుంబం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఆర్మూర్ పట్టణానికి చెందిన ఓ కుటుంబం గత రెండున్నరసంవత్సరాలుగా”లక్కీ”అనే శునకాన్ని సొంత బిడ్డల అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. ఇంటి సభ్యుడిగా చూసుకున్న లక్కీ అనారోగ్యం పాలు కావడంతో ఆసుపత్రుల్లో చూపించిన నయం కాలేదు. ఈనెల 8న మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరయ్యింది. లక్కీ ఆత్మకు శాంతి చేకూరాలని మృతి చెందిన తొమ్మిదవ రోజున ఆర్మూర్ పట్టణంలోని తపస్వి అనాథ ఆశ్రమంలోని పిల్లలకు లక్కీ యజమానులు ఆదివారం అన్నదానం చేశారు. దాని పేరుతో ఏదో ఒక మంచి పని చేయాలని తపించి అన్నదానం చేశామని లక్కీ యజమానులు భావోద్వేగంతో తెలిపారు. లక్కీ నేర్పిన ప్రేమ, నమ్మకం ఎప్పటికీ మరిచిపోలేమని, అది ఎక్కడున్నా దాని ఆశీర్వాదం, దీవెనలు సదా మాతో ఉంటాయని కంటతడి పెట్టారు. డబ్బు, స్వార్థం, పదవుల కోసం మనుషులు మనుషులను మర్చిపోతున్న ఈ రోజుల్లో ఒక శునకం కోసం అనాథలకు అన్నదానం చేయడం చూసి స్థానికులు, అనాథాశ్రమం సిబ్బంది ఆ కుటుంబాన్ని అభినందించారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం కామారెడ్డి జిల్లా బిచ్కుందకు విచ్చేశారు. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి హాజరయ్యేందుకు బిచ్కుందకు చేరుకున్న ముఖ్యమంత్రిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా చర్చించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరులో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలు!

నీలగిరి వార్త



స్వాతంత్ర్య సమరయోధులు, జాతి గర్వించదగిన వీరుడు సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలను కైకలూరు మండలంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కైకలూరులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేషన్ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, కో కన్వీనర్ బొమ్మన బోయిన విజయలక్ష్మీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.రాధ కృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిమర్రి జయ శ్యామల మాల్యాద్రి, క్లస్టర్-5 కన్వీనర్ పోలవరపు లక్ష్మీరాణి, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), పట్టణ టీడీపీ అధ్యక్షులు పడమట వాసు తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరాబత్తిన సుధ, యమ్.డి. జానీ, కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి డైరెక్టర్ యమ్.డి. ఉస్మాన్, పి.ఏ.సి.యస్ అధ్యక్షులు వేల్పూరి చంద్రమోహన్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ లక్కింశెట్టి రామమోహనరావు, సయ్యద్ భాషిద్, తామరకొల్లు నీటి సంఘం అధ్యక్షులు గంగుల ఏసురాజు, దైతగుంజ రామస్వామి, కట్టా గోపి, కట్టా రాఘవులు, ఏగిరెడ్డి సురేష్, జక్కుల విజయ్ తదితరులు పాల్గొని లచ్చన్న గారికి నివాళులు అర్పించారు.

# దేవాలయం వద్ద ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే..

నీలగిరి వార్త



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద సోమవారం నుంచి తొమ్మిదో వార్షికోత్సవం ఉన్నందుకు ఆదివారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. తదుపరి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కన్నయ్య ఎమ్మెల్యే కు శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్, నరేష్, ఈశ్వర్, రఘు, హరికాంత్, కిషోర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



# కిట్స్ వరంగల్ లైబ్రేరియ న్ డాక్టర్ కె. ఇంద్రసేనారెడ్డి కి ప్రతిష్టాత్మక ఎంఏఎల్ఏ బెస్ట్ టీచర్ అవార్డు

నీలగిరి వార్త

కిట్స్ వరంగల్ లైబ్రేరియన్ డాక్టర్ కొమల్ల ఇంద్రసేనా రెడ్డికి ప్రతిష్టాత్మక మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ (ఎంఏఎల్ఏ) బెస్ట్ టీచర్ అవార్డు--2026 లభించిం ది. లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ రంగంలో విశేష కృషి, అంకి తభావంతో కూడినసేవలు, దీర్ఘకాలిక సహకారాన్ని గుర్తించి ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. చెన్నై కొట్టూరు పురంలోని అన్నా శత జయంతి గ్రంథాలయంలో డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథ న్ 134వ జయంతిని పుర స్కరించుకుని ఆగస్టు 16న నిర్వహించిన జాతీయ గ్రంథాలయ నిపుణుల దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ప్రదానం చేశా రు. మద్రాస్ విశ్వవిద్యాల య ఉపకులపతి డాక్టర్ ఎస్. ఆర్మ్‌స్ట్రాంగ్, ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎం. దొరస్వామి చేతుల మీదుగా డాక్టర్ ఇంద్రసేనారెడ్డి పురస్కారా న్ని అందుకున్నారు. కాక తీయ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ లెర్నిం గ్ అండ్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలలో లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ రంగంలో 18 ఏళ్లపాటు అందించిన విశిష్ట బోధన, వృత్తిపరమై న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీ కాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్‌రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యా ర్థి ప్రతినిధులు, విద్యార్థు లు డాక్టర్ ఇంద్రసేనారెడ్డిని అభినందించి శుభాకాంక్ష లు తెలిపారు.





# జుజ్జూరు గ్రామంలో 21వ రోజుకు చేరిన డోర్ టు డోర్ కార్యక్రమం

నీలగిరి వార్త

ఎన్టీఆర్ జిల్లా వీరలపాడు మండలం జుజ్జూరు గ్రామంలో కొనసాగుతున్న డోర్ టు డోర్ కార్యక్రమం 21వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పనులు బాగా చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ కాపా రాంబాబు, నందిగామ నియోజకవర్గం అధ్యక్షులు కొమ్మూరి శేషు, కామా ప్రకాష్ రావు, నల్లపు గోపి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం అని తెలిపారు.



# హసన్‌పర్తి కరాటే క్రీడాకారుల గిన్నిస్ వరల్డ్ రికార్డు విజయం

## విజేతలను అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నీలగిరి వార్త

వర్ధన్నపేట నియోజకవర్గం హసన్‌పర్తికి చెందిన కరాటే క్రీడాకారులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి నియోజక వర్గానికి, జిల్లాకు గర్వకార ణంగా నిలిచారని వర్ధన్న పేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు కరాటే పోటీ ల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించిన కోడెం శ్రీనాథ్, మాటేటి నాగచైతన్య, కోచ్ కోడెం శ్రీనివాస్‌లను ఎమ్మెల్యే అభినందించారు. సుబే దారిలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విజేతలను శాలువాలతో సత్కరించి, మెడల్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వ హించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు కరాటే పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహి స్తూ క్రీడాకారులు పాల్గొ న్నారు. తాజాగా లండన్ నుంచి అధికారికంగా గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అంద డంతో ఎమ్మెల్యే వారిని ప్రత్యేకంగా అభినందించా రు. క్రీడాకారులు ఇదే స్ఫూ ర్తితో మరిన్ని విజయాలు సాధించి హసన్‌పర్తి, వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగళి వెంకట్ రామ్ నర సింహారెడ్డి, సీనియర్ నాయకులు విసం సురేంద ర్‌రెడ్డి, 66వ డివిజన్ అధ్య క్షుడు గొర్రె కిరణ్, మాటేటి వెంకటేష్, బయ్యగని కుమారస్వామి, కోడెపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా అడ్డూరి అనిల్

నీలగిరి వార్త

ఎల్కతుర్తి మండల ఎమ్మా ర్పీఎస్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అడ్డూరి అనిల్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా కొయ్యడ రాజేందర్ మాదిగ ఎన్నికయ్యారు. మాజీ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమా ర్ మాదిగ అధ్యక్షతన జరి గిన కమిటీ నిర్మాణ సద స్సులో జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ జాతీయ సదస్సును విజ యవంతం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. నూతన కమిటీ సభ్యులు ఉద్యమాన్ని మండల స్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



# వందేమాతరం గీత అవమానంపై బీజేవైఎం నిరసన జ్వాల!

## కె బి ఎన్ కాలేజ్ సెంటర్, చిట్టినగర్, విజయవాడ ।

నీలగిరి వార్త

న్యూఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా "వందేమాతరం" గీతాన్ని పూర్తిగా ఆలపించకుండా అడ్డుకున్నారన్న ఆరోపణలను బీజేవైఎం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గొటిక శివకృష్ణరెడ్డి తీవ్రంగా ఖండించారు. మన జాతీయ స్ఫూర్తికి జరిగిన ఈ అవమానానికి నిరసనగా కోమల విలాస్ సెంటర్ నుండి కె బి ఎన్ కళాశాల వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరియు మల్లికార్జున ఖర్గేల చర్యలను తప్పుబట్టారు. వందేమాతరం గీతాన్ని మరియు భారత స్వాతంత్ర్య పోరాటంతో ముడిపడి ఉన్న భావోద్వేగాలను అవమానించినందుకు కాంగ్రెస్ నాయకత్వం దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో షర్మిల, కృష్ణ, రవి నాయుడు, సాయి గాయత్రి, ప్రమోద్, మనోజ్, వెంకటేష్, రాజేశ్వరి, హేమంత్, చంద్రశేఖర్ తదితర పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య

నీలగిరి వార్త

గీత కార్మికుల సమస్యల ను రాష్ట్ర ప్రభుత్వం వెంట నే పరిష్కరించాలని కేవీపీ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరు గంటి సాంబయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కా రం కోసం కల్లుగీత కార్మిక సంఘం చేపట్టిన గీతన్నల చైతన్య యాత్ర 15వ రోజు కాజీపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా కేవీపీఎస్, వృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. గీత కార్మికులకు పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచాలని, ప్రమాదవశాత్తు మృతిచెందిన వారికి ఎక్స్ గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషి యా నిధులను వెంటనే విడుదల చేయాలని నాయ కులు డిమాండ్ చేశారు. నీరా, తాటి బెల్లం పరిశ్ర మలను ప్రభుత్వ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని, గీత కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించాల ని కోరారు. గీత కార్మికుల న్యాయమైన పోరాటానికి కేవీపీఎస్, వృత్తిదారుల సంఘాలు సంపూర్ణ మద్ద తు ఇస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం అశోక్, రవి, రామ స్వామి, ఉమాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలవరంలో ఈ నెల ఆగష్టు 23న మెగా ఉచిత వైద్య శిబిరం -- ప్రజలకు ఆహ్వానం

నీలగిరి వార్త

ఏలూరు జిల్లాలోని పోలవరంలో సెక్యూరిటీ సర్వీస్ మరియు జంగారెడ్డిగూడెం కాటన్ దొర హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మహా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. టెక్ మహీంద్రా హైదరాబాద్ మెకానికల్ ఇంజనీర్ సొబ్బన చంద్రహాస్ జోషి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరం, ఆగస్టు 23, 2026 ఆదివారం రోజున ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పోలవరం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ రోడ్, చైతన్య ల్యాబ్ దగ్గర జరుగుతుంది. ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, విష జ్వరాలు, మలేరియా, షుగర్, బి.పి. వ్యాధులతో పాటు గుండె మరియు దంత సమస్యలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేస్తారు. అంతేకాకుండా ఆర్.బి.ఎస్., ఇ.సి.జి., మలేరియా, డెంగ్యూ వ్యాధి నిర్ధారణ ల్యాబ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి, రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తారు. ఈ వైద్య శిబిరానికి ఏ.పి. ట్రేకర్ చైర్మన్, టీడీపీ పోలవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బొరగం శ్రీనివాసులు, పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ బంది విజయభాస్కర్, పోలవరం పంచాయతీ సర్పంచ్ పొట్టం పుష్ప, పోలవరం మండల పరిషత్ అధ్యక్షులు సుంకర వెంకటరెడ్డి తదితర ముఖ్య మరియు విశిష్ట అతిథులు విచ్చేస్తున్నారు. పోలవరం టౌన్ ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. మరిన్ని వివరాల కోసం మేనేజింగ్ డైరెక్టర్ యన్. కృష్ణ చైతన్య నంబర్ 9182768874 లేదా జంగారెడ్డిగూడెం కాటన్ దొర హాస్పిటల్ నంబర్లు 9010873108, 9182768874 లను సంప్రదించవచ్చు.

# నేటి ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి...

నీలగిరి వార్త



మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. మండల పరిధిలోగల అన్ని శాఖల అధికారులు ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి రావాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదులను తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజావాణి కార్యక్ర మం పట్ల నిర్లక్ష్యం చేసే అధికా రులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.

# ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న పట్టణ సీఐను అభినందించిన రావు సుబ్రహ్మణ్యం

నీలగిరి వార్త



ఉత్తమ పోలీస్ అవార్డు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా అందుకున్న చిలకలూరిపేట పట్టణ సీఐ పి రమేష్ బాబు ను నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అభినందించారు .ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు,జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ,అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ సమక్షంలో అవార్డు స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా అందుకోవడం పట్టణానికి గర్వకార ణం అన్నారు.వాలంటరీ సేవలు అందిస్తున్న రావు శ్రీకృష్ణదేవరా యలు శుభాకాంక్షలు తెలిపారు.

# కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ కు జలకళ ..

## నీటిమట్టం 18 అడుగులు..

నీలగిరి వార్త




జిల్లాలోని మధ్య తరహా భారీ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు జూరాల నుంచి నీరు రావడంతో ఆదివారం సాయంత్రం నాటికి కోయిల్ సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 18 అడుగుల వద్ద నీటితో కళకళలాడుతుంది. గత 15 రోజుల నుంచి జూరాల బ్యాక్ వాటర్ నీటిని విడుదల చేయడంతో కోయిల్ సాగర్ ప్రాజెక్టులోకి రోజురోజు నీరు వచ్చి చేరుతుంది. కోయిల్ సాగర్ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం. 32.5 అడుగులు కాగా ప్రస్తుత నీటి నిల్వ 18 అడుగులకు చేరింది. మరో 14 అడుగుల వద్ద నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతుంది.. ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడంతో ఆయకట్టు దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు సాగు చేసుకున్న పంటలకు నీరు వస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నందిగామలో జోరుగా 'డ్రగ్స్‌పై దండయాత్ర' ర్యాలీ!

## యువతను రక్షించడమే లక్ష్యంగా పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

నీలగిరి వార్త

యువతను మత్తు పదార్థాల మహమ్మారి బారి నుంచి కాపాడటమే ధ్యేయంగా నందిగామ పట్టణంలో 'డ్రగ్స్‌పై దండయాత్ర' అవగాహన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ఆర్ఎంపీ డాక్టర్ల ఆధ్వర్యంలో ఈ అవగాహన ర్యాలీ చేపట్టారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మెయిన్ బజార్ మీదుగా ఉత్సాహభరితంగా సాగింది. ర్యాలీలో పాల్గొన్నవారంతా "డ్రగ్స్ వద్దు – జీవితం ముద్దు" అంటూ చేసిన బిగ్గర నినాదాలతో పట్టణ వీధులు మార్మోగాయి.?ఈ కార్యక్రమంలో ఎస్సై మహతి, ఎస్సై సూర్యవంశీ, ట్రాఫిక్ ఎస్సై నరేష్, ట్రాఫిక్ ఏఎస్ఐ శ్రీనివాసరావులతో పాటు పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది మరియు ఆర్ఎంపీ డాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. డ్రగ్స్ వల్ల కలిగే భయంకరమైన దుష్ప్రభావాలు, యువత జీవితాలు ఏ విధంగా నాశనమవుతున్నాయనే విషయాలపై ప్రజలకు సమగ్రంగా వివరిస్తూ చైతన్యం కల్పించారు. భవిష్యత్ తరాల బంగారు భవిష్యత్తు కోసం, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించే దిశగా అందరూ ఐక్యంగా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజానికి మేలు చేకూర్చేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీస్ యంత్రాంగాన్ని, ఆర్ఎంపీ డాక్టర్ల బృందాన్ని స్థానిక ప్రజలు విశేషంగా అభినందించారు.



# బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత సర్దార్ గౌతు లచ్చన్న

## బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

## బాపట్లలో గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల :

నీలగిరి వార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత సర్దార్ గౌతు లచ్చన్న గారి 117వ జయంతి వేడుకల్లో బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు .బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డులో ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద బీసీ వెల్ఫేర్ అసోసియేషన్, బాపట్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పాల్గొని, లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ..... స్వాతంత్ర్య సమరయోధుడిగా, బడుగు బలహీన వర్గాల గొంతుకగా సర్దార్ గౌతు లచ్చన్న గారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు. చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన ధైర్యశాలి లచ్చన్న గారని కొనియాడారు.అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పిం చేందుకు ఆయన విశేష కృషి చేశారని చెప్పారు.రాజకీయ పదవులను అధికా రానికి మార్గంగా కాకుండా ప్రజాసేవకు సాధనంగా భావించిన గొప్ప ప్రజానాయకుడు లచ్చన్న గారని, 95 ఏళ్ల వయస్సులోనూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల కోసం సేవ చేసిన మహోన్నత వ్యక్తి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ ం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిం చడం ద్వారా ఆయన సేవలకు, ఆశయాలకు ఇస్తున్న గౌరవాన్ని చాటుతోందని అన్నారు.బాపట్లలో లచ్చన్న జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేలా, ఆయన చరిత్రను భావితరాలకు పరిచయం చేసేలా ప్రతి సంవత్సరం జయంతి కార్యక్రమాలను నిర్వహించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే లచ్చన్నకి మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో బాపట్ల నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తాత జయప్రకాశ్ నారాయణ , రమేష్, దగ్గుమల్లి రాణి,



రామారావు, బాల కోటేశ్వరరావు, కృష్ణ, శేఖర్, చినబాబు, వెంకట నారాయణ, చలమయ్య, మురళి తదితర బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు..

నీలగిరి వార్త





దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తొమ్మిదో వార్షికోత్సవ ఉత్సవాలను ఈనెల 17 నుంచి 19 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, పట్టణ అధ్యక్షులు కల్వ కన్నయ్య శెట్టి, ఆదివారంఒక ప్రకటనలో తెలిపారు. 17న వేద పారాయణం గోపూజ యాగశాల ప్రవేశము గణపతి పూజ పుణ్యావచనము అఖండ దీప స్థాపన నవకలశ స్థాపన అలాగే ధ్వజ రోహణం, 18న గవ్యంత పూజలు వాస్తుపూజ వాస్తు హోమము 19 న ఆలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్టా పన గోదర్శనము శాంతి కళ్యాణం నిర్వహించడం జరుగుతుం దని ఆయన తెలిపారు.మూడు రోజుల పాటు ఉత్సవ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆలయాన్ని రంగుర ంగుల విద్యుత్ దీపాలతో రంగురం గులతో తీర్చిదిది అలంకరిం చారు. మూడు రోజులపాటు ఆలయ ఆవరణంలో ప్రతిరోటు ప్రత్యేక పూజలు అభిషేకాలు వంటి పూజా కార్యక్రమంలో ఘనంగా జరుపుకుం టున్నట్లు ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవాలలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అందరూ తప్పకుండా హాజరై ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కే.గోకవరం, పాత్యానగరం గ్రామాల్లో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పర్యటన..





## బాధిత కుటుంబాలకు ఘన భరోసా

నీలగిరి వార్త

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం లోని పాత్యానగరం, కే.గోకవరం గ్రామాల్లో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పర్యటించి, పలువురు బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించారు. కష్టకాల ంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.పాత్య నగరం గ్రామంలో సొంగా ఏసు సతీమణి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నివాళులు అర్పిం చారు. అనంతరం కే.గోకవరం గ్రామంలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి స్వగ్రామానికి వచ్చిన మందలపు నరసింహారావును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు.అదే గ్రామంలో సతీమణిని కోల్పోయిన ఎలమంచి రామచంద్ర రావు కుటుంబాన్ని, తండ్రి మొగళ్ళ వెంకటేశ్వరావును కోల్పోయిన మొగళ్ళ సత్తిబాబు కుటుంబాన్ని, అలాగే సతీమ ణిని కోల్పోయిన ఎలమంచి సాయి బాబు మరియు వారి కుటుంబ సభ్యులను విడివిడిగా పరామర్శించి ఓదార్చారు. వారికి తగిన మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువు రు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భం గా ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో నైనా ప్రజల వెంటే ఉంటూ అందుబా టులో ఉంటామని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ స్పష్టం చేశారు.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజాసేవకు మరింత అంకితం

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

నీలగిరి వార్త

తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తన పుట్టినరోజును పురస్కరించుకుని సతీమణి అనురాధతో కలిసి తిరుమలలో కొలువైన కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ పండితులు, వేద పండితుల ఆశీర్వచనాలు బొలిశెట్టి శ్రీనివాస్ దంపతులు తీసుకున్నారు. పండితులు వారికి వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని, తాడేపల్లిగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన పుట్టిన రోజునే కలియుగా దైవమైన శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు తన కుటుంబ సభ్యులాంటివారని వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయడమే తన ధ్యేయమని చెప్పారు. శ్రీవారి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న అఖండ భజన..

నీలగిరి వార్త

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా అఖండ దీపారాధన, మరియు భజన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం స్వామివారి ఆలయంలో 41 రోజులపాటు అఖండ దీపారాధన పెట్టడం అనావాతిగా వస్తున్నది అని అర్చకులు తెలిపారు. దీపారాధన భజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే శ్రావణమాసం నాల్గవ రోజు ఆదివారం రాత్రి ఆలయంలో శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ వంటి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి . ఆలయంలో అఖండ దీపారాధన వెలిగించరు. భజన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ దేవస్థానం ఈవో శివానంద చారి, అర్చకులు నాగరాజు, నాగభూషణ్ , భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల మరమ్మతులు చేపట్టిన సర్పంచ్....

నీలగిరి వార్త

కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ మండలం వంజిరి గ్రామ పంచాయతీ పరిధిలోని నందిగూడ, సీఆర్ నగర్, సీఆర్ నగర్--వంజిరి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి గ్రామ సర్పంచ్ గౌత్రే లక్ష్మీ, (గోపాల్ ) ఉపసర్పంచ్ భరత్, ఆధ్వర్యంలో రోడ్ల మరమ్మతు పనులు చేపట్టారు. గుంతలను మొరం, కాంక్రీట్‌తో పూడ్చి రహదారిని ప్రయాణానికి అనుకూలంగా తీర్చిదిద్దుతున్నారు. వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిని ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మరమ్మతు పనుల్లో ఉప సర్పంచ్ భరత్, వార్డు సభ్యులు కార్తీక్, లింగయ్య, రమేష్, పద్మతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్య అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట.






## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి..

నీలగిరి వార్త



విద్య అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారము దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో చిన్న చింతకుంట మండల పరిధిలోని నెల్లికొండి పల్లమరి గ్రామాల మధ్యలో ఉన్న ఎర్రగుట్ట వద్ద 44 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఏ టి సి కాలేజీ నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో దానిని అందుబాటులోకి తీసుకొని రావడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదువుకొని అటు తల్లిదండ్రులకు నియోజకవర్గ ప్రజలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. విద్య అభివృద్ధి కోసం మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. విద్య అభివృద్ధికై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంతో శ్రద్ధ తీసుకొని పెద్దపీట వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మారుమూల గ్రామంలో ఏటీసీ కాలేజీ నిర్మాణం చేయడం ఎంతో హర్షించదగ్గ విషయము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, టీ పిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాపన్న విగ్రహావిష్కరణకు పాలమూరు నుంచి భారీగా తరలిరావాలి...

## ఈ నెల 18న సీఎంతో ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ..

## గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ కుమార్ గౌడ్ పిలుపు

నీలగిరి వార్త

హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి బహుజనులు, బీసీలు, గౌడ సామాజిక వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ చారిత్రక ఘట్టంలో భాగస్వాములు కావాలని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాటమయ్య దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన పాపన్న గౌడ్ 21 కోటలను జయించి గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ నెల 18న ఉదయం ఆయా మండలాల్లో జయంతి వేడుకలు నిర్వహించుకుని, మధ్యాహ్నం 12 గంటల నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి ట్యాంక్‌బండ్‌కు చేరుకోవాలని సూచించారు. సొసైటీ సభ్యులు, టీఎఫ్‌టీ



లైసెన్స్‌దారులు, గీత కార్మికులు, గౌడ ఉద్యోగులు, పెన్షనర్లు, గౌడ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మల్లన్న, గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సాయిల్ గౌడ్, నాయకులు రమేష్ గౌడ్, రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జై హింద్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం:...

# పేదలకు ఆర్మీ డాక్టర్ దంపతుల సేవల ఘన విజయం

నీలగిరి వార్త

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో "మానవసేవే మాధవసేవ" నినాదంతో పేద ప్రజలకు ప్రాణదాతగా నిలుస్తున్న జై హింద్ హాస్పిటల్ మొదటి సంవత్సర వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. దేశసేవలో ఆర్మీ డాక్టర్‌గా తరించి, విశ్రాంతి అనంతరం సామాన్యులకు వైద్యం అందించాలన్న లక్ష్యంతో ఆసుపత్రిని స్థాపించిన మేజర్ డాక్టర్ యశ్వంత్ మరియు డాక్టర్ ఆశం భావన దంపతుల సేవలు నందిగామ ప్రాంత ప్రజలకు వరంగా మారాయి. ఆర్మీలో నేర్చుకున్న క్రమశిక్షణ, సేవాభావాన్ని ప్రజలకు అందిస్తున్నామని, డబ్బులు లేక పేద ప్రజలు వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ ఆసుపత్రిని స్థాపించినట్లు మేజర్ డాక్టర్ యశ్వంత్ తెలిపారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, వృద్ధుల కోసం ప్రత్యేక శ్రద్ధతో వైద్యం అందిస్తూ, ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, రాత్రి పూట కూడా డాక్టర్లు అందుబాటులో ఉండేలా 24/7 అత్యవసర సేవలు అందిస్తున్నామని డాక్టర్ ఆశం భావన తెలిపారు. గత ఏడాది కాలంలో జై హింద్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుపక్కల 12 గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 3,000 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. పేద రోగులకు ఆపరేషన్లు, మందులు మరియు స్కానింగ్‌లలో 50 శాతం రాయితీ కల్పించారు. అలాగే పాఠశాలలు, కాలేజీలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రిలో ఆధునిక పరికరాలు, శుభ్రమైన వాతావరణం, స్నేహపూర్వక సిబ్బంది ఉండటంతో నందిగామ చుట్టుపక్కల 20 గ్రామాల ప్రజలు ఇక్కడికి వైద్యం కోసం వస్తున్నారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా పేద రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతేకాకుండా రక్తదాన శిబిరం నిర్వహించగా 50 మంది యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని తమకు జై హింద్ హాస్పిటల్ దేవుడిలా ఆదుకుందని, మేజర్ డాక్టర్ యశ్వంత్, డాక్టర్ ఆశం భావన తమ కోసం ఎంతగానో కష్టపడుతున్నారని స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈ ఆసుపత్రిని మరింత విస్తరించి మరిన్ని ప్రత్యేక విభాగాలను ప్రారంభించాలని డాక్టర్ దంపతులు నిర్ణయించారు. మార్కెటింగ్ మేనేజర్ అనిల్ కుమార్, ప్రజాప్రతినిధులు, వైద్యులు మరియు నందిగామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసుపత్రి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.





